మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

పరీక్ష కేంద్రం వివరాలు తెలుసుకుంటున్న సీపీ శ్రీనివాస్

పెద్దపల్లి/మంథని/కాల్వశ్రీరాంపూర్/ఓదెల/జూలపల్లి/సుల్తానాబాద్, మార్చి5: జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి జిల్లా అధికారి కల్పన తెలిపారు. మొదటి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలకు 5341 మంది హాజరు కావాల్సి ఉండగా, 5154 మంది హాజరయ్యారని(96శాతం), 187 మంది విద్యార్థులు గైర్హాజర య్యారని వెల్లడించారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, మార్చి 5: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ బుధవాం పరిశీలించారు. గోదావరిఖనిలోని బాలుర జూనియర్ కళాశాల, రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలుతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు పేపరు తరలింపు, అనంతరం జవాబు పత్రాలను తిరిగి తరలించేటప్పుడు ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. ఇక్కడ గోదావరిఖని వన్‌టౌన్ , రామగుండం సీఐలు ఇంద్రసేనరెడ్డి, రవీందర్, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ సంధ్యారాణి, సీసీ హరీశ్, సిబ్బంది ఉన్నారు. కాగా ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సచ్‌దేవ స్కూల్‌లోని పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడ్ సందర్శించారు.

ఆ సార్ మాకొద్దు

- **రోజూ జై భీమ్ అనాలని వేధిస్తున్నాడు**
- **నిట్టూరు పాఠశాల ఎదుట విద్యార్థుల ధర్నా**

పాఠశాల ఎదుట బైఠాయించిన విద్యార్థులు

పెద్దపల్లి రూరల్, మార్చి 5: 'ఆ సారు మాకొద్దు. మాతో రోజూ 'జై భీమ్' అనాలని వేధిస్తున్నడు' అని నిట్టూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. పాటశాల ఎదటు బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని నిట్టూరు జడ్పీ హైస్కూల్‌లో ఫిజిక్స్ భోదించే ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ తమను వేధింపులకు గురి చేస్తున్నాడని, ప్రతి రోజూ జై భీమ్ అనాలని మత విద్వేషాలు సృష్టిస్తున్నాడని, లేదంటే రాత్రి సమయంలో ఇండ్లకు వచ్చి తెల్లకాగితాల మీద సంతకాలు తీసుకుంటున్నాడని విద్యార్థులు ఆరోపించారు. ఇలాంటి ఉపాధ్యాయుడు తమకొద్దంటూ తల్లిదండ్రులతో కలిసి బుధవారం పాఠశాల ముందు ఆందోళనకు దిగి, బైఠాయించి ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు అక్కడకు చేరుకొని విద్యార్థులకు ఎంత నచ్చ చెప్పినా వినకుండా కలెక్టర్, డీఈవో రావాలని డిమాండ్ చేశారు. చివరకు ఎస్ఐ హామీతో ఆందోళన విరమించారు. మళ్లీ ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. విషయం తెలియడంతో డీఈవో మాధవి పాఠశాలకు చేరుకొని, మాట్లాడారు. విచారణ చేపడతామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు. డీఈవో మాధవి పాఠశాలలో అందరి సమక్షంలో విచారణ చేపడుతున్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా...

ఆటలపోటీల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి, మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ-3 సేవా సమితి ఆధ్వర్యంలో మహిళల ఆటల పోటీలు ఉల్లాసంగా..ఉత్సాహంగా జరుగుతున్నాయి. మహిళా ఉద్యోగులకు బుధవారం సింగరేణి జీఎం కార్యాలయం ప్రాంగణంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈనెల 8న జరిగే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు నాగరాజు, సదయ్య పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 5 :ఆర్జీ-2 యాజమాన్యం ఈ నెల 12న నిర్వహించనున్న మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సేవా అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య కోరారు. బుధవారం సీఈఆర్ క్లబ్‌లో సేవా సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మహిళా దినోత్సవంపై వివరించారు. 12న ఉదయం 9 గంటలకు సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి మహిళా వేడుకలు ప్రారంభం కానున్నట్టు తెలిపారు. 7న ఎన్‌సీవోఏ క్లబ్ సభ్యులు, జీఎం కార్యాలయ మహిళలు, 8న కార్మిక కుటుంబాల మహిళలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతుల ప్రధానం చేయనున్నట్ల వివరించారు. పెద్ద సంఖ్యలో కార్మిక కుటుంబాలు, ప్రభావిత కుటుంబాల మహిళలలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీవై పీఎం శ్యాం, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ దేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

కమాన్‌పూర్ : బహుమతులు ప్రధానం చేస్తున్న జ్యోతి, వనజా రాణి

రామగిరి, మార్చి 5: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీడీపీవో ఆలేఖ్య పటేల్, పీడీ వేణుగోపాల్ రావు అన్నారు. ముర్మూరు గ్రామంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో ఆలేఖ్య పటేల్, పీడీ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్ పటేల్ హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, బాలింతలకు శాలువాలతో సన్మానాలు చేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అనిల్, కార్యదర్శి కమల, ఉపాధి హామీ టీఏ లీల, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, మార్చి 5: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు జీ జ్యోతి అంగన్ వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీ వనజా రాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రొంపికుంటలో అంగన్‌వాడీ టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి , వనజారాణి హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రజియా, రాజమణి, సంధ్య, సుల్తానా, సృజన, అనిత, రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

రోజు వారి భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

తెలంగాణ ప్రాజెక్టు గేట్ వద్ద భద్రత ర్యాలీలో ఈడీ, జీఎంలు, కార్మికులు

జ్యోతినగర్, మార్చి 5: రోజువారి కార్యకలాపాల్లో భద్రతకు ఉద్యోగులు, కార్మికుల తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత అన్నారు. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎన్టీపీసీ భద్రత విభాగం నిర్వహించిన భద్రత ర్యాలీకి ఈడీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు. జీవనశైలిలో భద్రత ఒక భాగం కావాలని, అందుకు ప్రతి ఒక్కరూ భద్రత నియమాలు పాటించాలన్నారు. అనంతరం భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ ప్రాజెక్టు ప్రధాన గేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సర్వీస్ బిల్డింగ్ వరకు కొనసాగింది. ఇక్కడ ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు జీఎంలు, ఏజీఎంలు, ఉన్నతాధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

ఓదెల, మార్చి 5: శానగొండలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం భూమి పూజ చేశారు. లబ్ధిదారు ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. లబ్దిదారులు దళారులకు ఆశ్రయించవద్దని, నిరుపేదలకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డైరీ విడుదల

డైరీ విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ, అధికారులు

పెద్దపల్లి, మార్చి5: తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరమ్-2025 డైరీని బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ విడుదల చేశారు. ఇక్కడ పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్లు ఆకుల వెంకటేష్, మనోహర్, నియాజ్, పెద్దపల్లి మున్సిపల్ మేనేజర్ కట్ట శివ ప్రసాద్, సాగర్, రమాకాంత్ తదితరులున్నారు.

క్యాలెండర్ విడుదల

మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ -2025ను బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ పసన్న కుమారి కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీరామ్, వాణిశ్రీ, సుధాకర్ రెడ్డి, రాజమౌళి, బీ దేవి సింగ్, ఉమామహేశ్వర్, భరత్ కుమార్, ఎస్ వెంకటేశ్వర్లు, కే రమేశ్, సాలమ్మ, దయామణి, సువార్త, సరస్వతి, శీలా రాణి పాల్గొన్నారు.

భూసేకరణను ఉపసంహరించుకోవాలి

రామగిరి, మార్చి 5: ప్రభుత్వం మేడిపల్లి భూముల సేకరణ ఉపసంహరించుకునే దాకా తమ పోరాటం ఆగదని మేడిపల్లి బాధిత రైతులు స్పష్టం చేశారు. కలెక్టర్ జారీ చేసిన నోటీసులో 60 రోజుల లోపు రైతులు తమ అభ్యంతరాలను తెలపాలని పేర్కొన్నారు. కానీ తాము భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని, ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు భూములు ఇవ్వబోమని మేడిపల్లి రైతులు స్పష్టం చేశారు. వెంటనే ఈ చర్యను ఉపసంహరించుకోవాలని కలెక్టర్, మంథని ఆర్డీవో, స్థానిక తహసీల్దార్‌కు పలుమార్లు వినతి పత్రం ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదన్నారు. రెండు రోజుల్లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈమేరకు రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో మేడిపల్లి రైతులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మాజీ వార్డు సభ్యులు చామంతి, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పేకాట శిబిరం పై పోలీసుల దాడి

ఓదెల, మార్చి 5: కనగర్తి శివారు పరిసర ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు పేకాడుతున్న సమాచారం అందడంతో పొత్కపల్లి ఎస్ఐ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం దాడి చేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.4400, 6సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

నేడు మహిళలకు ఆటల పోటీలు

గోదావరిఖని, మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవాసమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో గురువారం స్థానిక జీఎంకాలనీ గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగణం వద్ద మహిళలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి కిరణ్‌బాబు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు మహిళా ఉద్యోగులకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సింగరేణి సేవాసమితి సభ్యులకు ఆటల పోటీలు ఉంటాయని, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 8న ఆర్‌సీవోఏ క్లబ్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

పాఠశాలల్లో వార్షికోత్సవ సందడి

కాల్వశ్రీరాంపూర్, మార్చి5: మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్‌రావు , ఏఎంవో పీఎం షేక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవయవదానానికి దంపతుల అంగీకారం

కోల్‌సిటీ, మార్చి 5: గోదావరిఖని ఉల్లిగడ్డల బజార్‌లో హోల్ సేల్ వ్యాపారం చేస్తున్న కొత్త చంద్రప్రసాద్-వరలక్ష్మీ దంపతులు బుధవారం ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. వరలక్ష్మీ పుట్టిన రోజు సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం నేత్రాలు, అవయవాలు, దేహదానం చేస్తామని ఆ దంపతులు తమ అంగీకారాన్ని ప్రకటించారు. ఈమేరకు వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి వాసుకు దంపతులు అంగీకార పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ నేత్ర అవయవ దానంతో మరొకరికి పునర్జన్మ ప్రసాదించిన పుణ్యం దక్కుతుందన్నారు. అనంతరం దంపతులకు అభినందన పత్రంను అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొత్త రాజయ్య, వజ్రమ్మ, గుండా శంకరయ్య, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

ధర్మారం, మార్చి5: కటికెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 2024-25 లో 10వ తరగతి పూర్తిచేసుకునే విద్యార్థులకు ఉపాధ్యాయులు, జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. పేరు తేవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లేశం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నర్సయ్య, సునీత, విజయ్ కుమార్, జహంగీర్, సరిత, రోజా, పీఈటీ కుమార్, సీఆర్పీ బట్టు కుమారస్వామి పాల్గొన్నా.రు.

రామగుండం ఠాణా తనిఖీ

జ్యోతినగర్(రామగుండం), మార్చి 5: రామగుండం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను తెలుసుకున్న సీపీ శాంతిభద్రత గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ సంధ్యారాణి, సిబ్బంది ఉన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

ఓదెల, మార్చి 5: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్, పాఠశాల పూర్వ విద్యార్థి వీ నతానియల్ పరీక్ష సామగ్రిని బుధవారం రూ.4వేల విలువైన పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్‌లు, పెన్నులు, ఇతర సామగ్రిని అందించారు. పేద విద్యార్థులకు మంచి మనస్సుతో సాయం అందించిన ప్రొఫెసర్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిట్టూరి యేసుదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాజీపేట -బల్లార్షా రైలు పున:ప్రారంభం

పెద్దపల్లి, మార్చి5: కాజీపేట -బల్లార్షా ఎక్స్‌ప్రెస్ రైలును పున:ప్రారంభిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. 6న రైలు నంబర్ 17035 కాజీపేట నుంచి బల్లార్షా ఎక్స్‌ప్రెస్ రైలు ఎగువ మార్గంలో, ఇదే రైలు దిగువ మార్గంలో 7న రైలు నంబర్ 17036 బల్లార్షా నుంచి కాజీపేటకు రానుంది. కరోనాకి పూర్వం ఈ రైలు కాజీపేట నుంచి అజ్నీ (రైలు నంబర్ 57135/36) ప్యాసింజర్ రైలుగా నడిచేది. ఆ తరువాత కొన్ని రోజులు ఈ రైలును కాజీపేట నుంచి బల్లార్షా వరకే పరిమితం చేశారు. కరోనా కారణంగా ఈ రైలును రెండు సంవత్సరాలు పూర్తిగా రద్దు చేశారు. తిరిగి 2022 జూన్‌లో ఈ రైలును ఎక్స్‌ప్రెస్‌గా ఉన్నతీకరించి బల్లార్షా నుంచి కాజీపేట ఎక్స్‌ప్రెస్ రైలుగా ప్రవేశ పెట్టారు. మళ్లీ 2023 నవంబర్‌లో రద్దు చేశారు. దాదాపుగా 16 నెలలు తర్వాత కాజీపేట - బల్లార్షా ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలెక్కనుంది. ఈ రైలును చర్లపల్లి టెర్మినల్ వరకు పొడిగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రత్నాపూర్ జీపీ తనిఖీ

రామగిరి, మార్చి 5: మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీశ్ కుమార్ బుధవారం రత్నాపూర్ పంచాయతీని తనిఖీ చేశారు. పారిశుధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీలో నిరంతర పారిశుధ్య నిర్వహణ, నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరాపై శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

కంపోస్ట్‌యార్డ్‌ను పరిశీలిలన

సుల్తానాబాద్, మార్చి 5 : కూరగాయల వ్యర్థాలు, తడి చెతతో కంపోస్ట్ తయారీ విధానాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తడి చెత్తతో కంపోస్ట్ బెడ్స్ ని నిర్మించి తద్వారా ఎరువును తయారు అవుటకు మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, సిబ్బంది శ్రావన్ తదతరులున్నారు.

న్యాయం చేయాలి

మంథని, మార్చి 5: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షుడు కొండెల మారుతి కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరుతూ పోస్టు కార్డు ఉద్యమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథనిలో పోస్టు ఆఫీస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యమకారులు పోస్టుకార్డులను పంపారు. ఈ సందర్భంగా కొండెల మారుతి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250గజాలు ఇంటి స్థలం, ప్రతీ నెల రూ. 25 వేల పెన్షన్ మంజూరు చేయాలని పోస్ట్ కార్డులు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ఉపాధ్యక్షురాలు ముస్కె ఈశ్వరమ్మ, రాష్ట్ర కన్వీనర్ బేతు వనజారాణి, జిల్లా కార్యదర్శి సులోచన, రామగిరి మండల అధ్యక్షురాలు మల్లేశ్వరీ, రామగిరి మండలం ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మంథని సంపత్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కాల్వశ్రీరాంపూర్, మార్చి5: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ గురువారం జరిగే చలో కలెక్టరేట్ కరప త్రాలను బుధవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. గురువారం కలెక్టరేట్ ముందు చేపట్టే ధర్నాకు జిల్లా లోని కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మంద రాజేందర్, అంబాల లక్ష్మణ్, చల్ల రాజయ్య, పాల అంజ య్య, మహేశ్, కొము రయ్య, మధునయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సుల్తానాబాద్, మార్చి 5 : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సుల్తానాబాద్‌లో మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడారు. సుల్తానాబాద్ మున్సిపాలిటిలో పనిచేస్తున్న కార్మికులకు మూడేళ్లుగా సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనె తదితర వస్తువులు రావడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు న్యాతరి రమేశ్, మల్లేశ్, సురేశ్, లక్ష్మన్, రామ్మూర్తి, లక్ష్మి, శ్రీనివాస్, మధు, నర్సింగం తదితరులున్నారు.

షీటీమ్ డెకాయ్ ఆపరేషన్

- **ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద పట్టుబడిన ఆకతాయిలు**

జ్యోతినగర్(రామగుండం), మార్చి 5: విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను బుధవారం పెద్దపల్లి షీటీమ్ పట్టుకుంది. రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రం ముందు విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను పెద్దపల్లి షీటీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. వారి వద్ద ఉన్న స్కూటీని స్వాధీన చేసుకున్నారు. ఆకతాయిలను రామగుండం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించారు. విద్యార్థినులు ఆకతాయిల వేధింపులకు గురైతే వెంటనే 100డయల్, రామగుండం షీటీమ్ 6303923700 సెల్‌నెంబర్‌కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని షీటీమ్ పేర్కొంది.

నేటికీ దొరకని పులి ఆచూకీ

ముత్తారం, మార్చి 5: మండలంలో నాలుగు రోజులుగా పులి జాడ కోసం వెతుకుతున్నా ఆచూకీ దొరకడం లేదు. అడవి శ్రీరాంపూర్‌లోని నల్ల చెరువు ప్రాంతంలో ఆదివారం పులి సంచరించిన విషయాన్ని ఫారెస్ట్ అధికారులు ధ్రువీకరించిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం నుంచి అటవీ పరిసర ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు, ఇద్దరు ట్రాకర్స్ వెతుకుతున్నారు. మంగళవారం ఉదయం మండలంలోని సర్వారంలో కాలువ వద్ద పులి అడుగులను గుర్తించారు. అక్కడి నుంచి మైదంబండ పెద్దమ్మ దేవాలయం చెరువు వద్ద ఆనవాళ్లు గుర్తించారు. కానీ పూర్తి స్థాయిలో ఎక్కడికి వెళ్లింది, ఎటు వెళ్లింది అనేది మాత్రం అంతు చిక్కడం లేదు. బుధవారం మైదబండ, బహుగుళ్ల అటవీ ప్రాం తాల్లో వెతికినా లాభం లేకపోయింది.అధికారులు పూర్తిస్థాయిలో సమాచారం ఇస్తేగాని మండల ప్రజల్లో భయాలు తొలిగిపోయేలా లేవు. అధికారులు పులికి సంబంధించిన పూర్తి సమాచారం తెలపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రామగుండంలో పునుగుపిల్లి

జ్యోతినగర్, మార్చి 5: రామగుండం బీ పవర్‌హౌస్ డౌన్‌లో బుధవారం ఉదయం పునుగుపిల్లి కనిపించింది. ఇది కొంత నీరసంగా మెల్లగా వెళ్లడంతో వాహనదారులు వెంట పడ్డారు. చెట్లపొదల్లోకి వెళ్లిని దానిని పట్టుకొని తీసుకువెళ్లారు. తిరుమల శ్రీవారికి అతి ప్రీతికరమైన ఈ పునుగుపిల్లి ఎక్కువగా శేషాచలం అడవుల్లో కనిపిస్తాయి. అలాగే తిరుమల కొండల మీద పునుగు పిల్లుల సంరక్షణ కేంద్రంలో వీటిని స్వామివారి కోసం పునుగు తైలం సేకరిస్తారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి ప్రతి శుక్రవారం స్వామివారి విగ్రహానికి పునుగు తైలాన్ని అభిషేకానికి ఉపయోగిస్తారు.

ప్రకటనలు చూసి మోసపోవద్దు

మంథని, మార్చి 5: భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేరిట వచ్చే తప్పుడు ప్రకటనలు నమ్మి ప్రజలు మోసవద్దని మంథని ఎస్ఐ రమేశ్ సూచించారు. ఆర్బీఐ అకౌంట్‌లో ఫ్రీజ్ అయి ఉన్న రూ.38వేల కోట్ల నగదు రిలీజ్ చేయించేందుకు రూ. లక్ష పెట్టుబడి పెడితే రూ. కోటి వరకు సంపాదించవచ్చని ఇద్దరు వ్యక్తులు మంథనిలోని కొందరినీ సంప్రదిస్తున్నారనే సమాచారం మేరకు వారిని ఎస్ఐ రమేశ్ బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఎస్ఐ రమేశ్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి మంచిర్యాలకు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు పోల్సాని చంద్రశేఖర్, పరంకుశం వెంకటస్వామి ఆర్బీఐ అకౌంట్‌లో రూ. 38వేల కోట్లు ఫ్రీజ్ అయి ఉన్నాయని, ఈ డబ్బులను రిలీజ్ చేయడానికి టాక్స్ కట్టాలని, రూ. లక్ష ట్యాక్స్ చెల్లిస్తే రూ. కోటి ఇస్తామని ఫేక్ పోస్టింగ్‌లతో ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా మంథనికి చెందిన మేకల మధునయ్యలతో సంప్రదింపులు జరుపుతుండగా వారిని పట్టుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్బీఐ పేరిట వచ్చే ఇలాంటి తప్పుడు ప్రకటనలు నమ్మి ప్రజలు ఎవరు కూడా మోస పోవద్దని ఎస్ఐ సూచించారు.

మారుపేర్ల బాధితుల వినతి

గోదావరిఖని, మార్చి 5: సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యకు సింగరేణి మారుపేర్ల, విజిలెన్స్ బాధితులు తమ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక భాస్కర్‌రావు భవన్ లో కలిసిన బాధితులు ఈ నెల 7,8 తేదీల్లో హైదరాబాద్‌లో గని కార్మికుల సమస్యలపై జరుగు సీఅండ్‌ఎండీ స్థాయి సమావేశంలో మారుపేర్లు, విజిలెన్స్ సమస్య పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి అరెల్లిపోశం, రమేశ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

నాటుసారా బట్టీపై దాడులు

రామగిరి, మార్చి 5: బేగంపేటలోని బగుళ్ల గుట్ట అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. అక్కడ గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు.ఇక్కడ ఎస్ఐ సాయికుమార్, శ్రీనివాస్, నిరంజన్, రఘు, రవి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది Sri/Kumari Choppadandi Rajesh S/o. Venkati, Age:44yrs, Occ: Farmer, H.No.26-3-RA0005, Radagambala Basthi Bellampalli Mancherial, All that the Piece and Parcel of Agricultural land admeasuring 0.0200 Ac. Gts. Survey No. 239. in Bommareddipally (V) Dharamaram (M) Peddapalli District having TD- Cum -pass Book Number T17020050950 within the limits of Local Body and Bounded by:-
లో కల ఈ హద్దులు.
North: Land of Chinta Pandu Narsingam
South: 15 Wide Road
East: House of Choppadandi Rajesh
West: Road
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది Sri/Smt/Kumari Puranam Gangamma W/o. Saraiah, Age:36yrs, Occ:House Wife, H.No.10-90, Tarakarama Colony , Odela Peddapalli All that the Piece and Parcel of Agricultural land admeasuring 0.3400 Ac. Gts.Survey No.299 Extent Transferred 242 Sq.Yards, Raginedu (V) Peddapalli (M) Peddapalli District having TD- Cum -pass Book Number T20100050495 within the limits of Local Body and Bounded by:-
లో కల ఈ హద్దులు.
North: Others & Reshaveni Sadaiah
South: Road
East: Road
West: Others & Open Land Belongs to Santhosh
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది శ్రీ కొండ్ర దేవస్వామి S/o. కొండయ్య, వయస్సు:68, వృత్తి: వ్యవసాయం, ఇ.నెం. 2-1-394/1/A, అంబేద్కర్‌నగర్ మం||జి|| పెద్దపల్లి. రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ సబ్-జిల్లా పెద్దపల్లి మండలంలోని పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో అంబేద్కర్‌నగర్ హరిజనవాడ లోకాలిటిలోని సర్వేనెం. 303,304,329 లోని RCC కప్పు గల ఇంటి నెం. 3-1-394/1/A, విస్తీర్ణం: 294.50 చ.గ. సరియగు 246.32 చదరపు మీటర్ల స్థలములో (24) సం||రముల క్రితము నిర్మించబడిన 742.50. చదరపు అడుగుల RCC కప్పు గల ఇల్లు మరియు 133.00 రన్నింగ్ అడుగుల ప్రహరి గోడ నిర్మాణం కలిగిన ఇంటి హద్దులు:
ఉత్తరం: 12 ఫీట్ల వెడల్పు గల గ్రా.ప. రోడ్డు
దక్షిణం: 12 ఫీట్ల వెడల్పు గల గ్రా.ప. రోడ్డు
తూర్పు: 38 ఫీట్ల వెడల్పు గల గ్రా.ప. రోడ్డు
పడమర: రాజమౌళి గారి ఇల్లు
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE
★ఇంటి స్థలం యాదగిరిగుట్టకి 1 కి.మీ., వరంగల్ హైవేకి 3 కి.మీ., రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి అతి దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. B.T. Road Face... ఈరోజే ఇల్లు/కాటేజ్/గెస్ట్‌హౌస్ కట్టుకోవచ్చు. LRS కలదు. Cont: 6300765739.
NT-329217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189